బొల్లిముంత నాగేశ్వరరావు



# ముక్కుల్ని కరిచిన కుందేళ్ళ కథ

కృష్ణానది ఒడ్డునే ఉన్న కలువలగారు అంత పెద్దది కాకపోయినా, పెద్ద పెద్ద భవనాలు బజారుల కిరువైపులా బారులు తీరి ఉన్నాయి. అందులో సుందరామయ్య గారి భవంతి మరింత ఎత్తుగా కనిపిస్తుంది.

దానికి కాస్తంత దూరంలో ఉన్న విశాలమైన ప్రాంతంలో రావిచెట్టూ, దాని చుట్టూ జనం కూర్చోవటానికి ఏర్పాటు చేసిన పంచాయతీ వారి 'దిమ్మ' ఉన్నాయి. ఆ దిమ్మకు కాస్తంత దూరంలో వెంకట్రావు కిళ్ళీ కొట్టు ఉంది. వెంకట్రావు కిళ్ళీ కొట్టు వెనకనే విష్ణ్వాలయమూ, ఆ ప్రక్కనే రామాలయమూ ఉన్నాయి.

దానికి కాస్తంత దూరంలో రంగమ్మ కాఫీ హోటలు ఉంది. మోతుబరి రైతుల కది కూడలి స్థానంగా ఉంటుంది. రంగమ్మ హోటల్లో కాఫీ త్రాగి వెంకట్రావు కిళ్ళీ కొట్లో చేబ్రోలు పొగాకూ, గోల్డ్ ఫ్లేక్ సిగరెట్లూ తీసుకుని, రావిచెట్టు దిమ్మ మీద కాస్సేపు పిచ్చాపాటి చెప్పుకుని ఇళ్ళకు చేరుతుంటారు.

ఆ ఊరి మధ్య రావి చెట్టుకు చాలా వయసుంది. ఎన్నో తరాల చీకటి వెలుగుల చరిత్రల్ని విరుగాలుల గలగలల్లో, పండుటాకుల మీద వ్రాసి ఆది నేల మీద పడవేసింది. దొరికిన ప్రతి పండుటాకుపైనా అక్కడి అమాయకులైన పిల్లలు పుల్ల లుగా గుచ్చి, నోటిలో పెట్టుకుని ఊదే వాళ్ళు. కొన్ని హుషారుగా, కొన్ని విషాదంగా పలికేవి. కొన్ని మూగవోయినట్లు మౌనంగా ఉండేవి. చరిత్ర కందని ఎండిన జీవుల్లాగానే వాటి నెక్కడో బజార్ల ప్రక్క పడేసే వాళ్ళు! అలా ఆ చరిత్ర పత్రాలన్నీ పిల్లలచేత 'అవ్యక్తంగా పలుకబడి' ఆ నేలలోనే నిక్షిప్త మయ్యాయి, అవుతున్నాయి.

• • •

అదే రావిచెట్టు క్రింద ఆ రోజు జనం చాలా మంది పోగయ్యారు. ఒక పడక కుర్చీమీద సుందరామయ్య కూర్చుని ఉన్నాడు. ఆయనకు ప్రక్కనే పంచాయతీ వారు ఏర్పాటు చేసిన బారాంటి బల్లల మీద, మెంబర్లూ, ఇంకా పెద్దలూ కూర్చున్నారు. దిమ్మ కనిపించకుండా ఊరిజనం కూర్చున్నారు. దిమ్మకు కాస్తంత దూరంలో ఒక చోట వందమంది దాకా గూడెం జనం గుమ్మల్లా ముడుచుక్కూర్చున్నారు.

ప్రతి ఏడాదీ 'పాటలు' జరిగినట్లే ఆ ఏడు కూడా పంచాయతీవారి పాటలు జరుగుతున్నాయి. అలా ఆ రోజు పాటలు జరుగుతాయని ఆ క్రితం రోజు గ్రామ వెట్టి డప్పు ప్రయోగించి మరీ చెప్పాడు.

ప్రతి ఏడాది జరిగే పాటల కంటే ఈ సంవత్సరం జరుగుతున్న పాటలకు ఒక ప్రత్యేకత ఉంది.

గ్రామానికి ఉమ్మడిగా ఉన్న ఒక చెరువు చేపల పాట క్రిందకు పోతుంది. చెరువు కాస్త పెద్దది కావటంతో ప్రతి ఏడాదీ ఆ చెరువు మీద పంచాయతీ వాళ్ళకు ఏడెనిమిది వేల రూపాయల దాకా వస్తాయి. కలువలగారుకి కాస్తంత దూరంలో ఉన్న 'మొరక గొంది' పల్లె కారులు, సాహెబులు పాడుకుంటారు.

నది ప్రవహించే ఒడ్డున ఎత్తు పల్లాలుగా, పొడవునా కొంత లంక భూమి ఉంది. అది పశువుల గడ్డి పాటల క్రిందకు పోతుంది. తమ పొలాలకు దిన్నగా ఉన్న ఆ గడ్డి భూముల్ని ఆయా రైతులే పాడుకుంటారు. ఆ భూమే కాకుండా పెద్ద కట్ట కూడా గడ్డి పాటల క్రిందకు వస్తుంది. నది పొంగిన వరద నీరు ఊర్ల మీదకు రాకుండా ఎప్పుడో పోయించిన ఆరతాడెత్తు కట్ట అది. నది పొడవునా సముద్రం వరకూ ఉంది. ఏ ఊరికి సంబంధించిన కట్టని ఆ ఊరువారే తమ గ్రామ పొలిమేర్ల వరకూ పాట పెట్టుకుంటారు.

ఇంకా కొన్నింటిని—పంచాయతీకొచ్చే ఆదాయాల్ని మినహాయిస్తే, ఇప్పుడు పేచీ వచ్చింది కాలువ భూముల మీద.

పెద్ద కట్టకివతలి వైపు పెద్ద కాల్వ పోయింది. దానికీ, పెద్ద కట్టకీ మధ్యలో కాస్త విశాలంగా ఉండే భూమి కట్ట పొడవునా ఉంది. మొన్నటి దాకా దానినిండా ఈత చెట్లూ, రక్కిస పొదలూ దట్టంగా ఉన్నాయి. గూడెం జనమంతా ఒక మాట

వారం రోజులు గడిచాయి. ఈ వారం రోజులు మండి టూర్‌లోనే ఉన్నారు రాజభూషణ్ దంపతులు పిల్లలు. తాతయ్యగారు ఇద్దర్నే వెళ్ళమన్నారు... కానీ మంజా ఆటలు పట్టించింది.

"ఆంటీ, అంకుల్ హనీమూన్" అంటూ... చాలా సిగ్గనిపించింది కుముదినికి. అందరూ వస్తే వెళ్తానంది. తప్పనిసరై పిల్లలంతా బయల్దేరారు. నరేష్ తప్ప. రాత్రి తొమ్మిది గంటలయింది. మేరీ, దీపిక పడుకున్నారు రూమ్‌లో. మేరీ పుస్తకం చదువుకుంటుంది. దీపిక నవల చదువుకుంటూ పడుకుంది.

"దీపా! ఈ ఫోటోస్ ఎవరివి?" అధాటున లేచి కూర్చుంది దీపిక...

"అరే... ఆ రోజు చూడడమే మర్చిపోయాను... మా ఆంటీ వాళ్ళవి..."

"ఏదీ... వివరంగా చెప్పు"

"ఆ...సరే" అంటూ మేరీ ప్రక్కకు వచ్చి కూర్చుంది.

"ఈవిడ ఆంటీ...ఈయన అంకుల్... ఈమె మంజా వదిన... ఇతను బావ..."

"ఏమిటీ... ఏయ్ ఎవరనుకున్నావ్... నరేంద్ర అన్న" ఉలిక్కిపడింది దీపిక... సరిగ్గా చూసింది. స్టైల్ ఫోజులో నవ్వుతూ ఉంది. వెనక్కు తిప్పి చూసింది.

'నరేన్' అని సైన్ చేసి ఉంది అందంగా...

"బాప్‌రే" గుండెపై చేయి వేసుకుంది.

"ఏమిటే"

"మేరీ! నువ్వే హెల్ప్ చెయ్యాలి" అంటూ జరిగిందంతా వివరించి చెప్పింది... నవ్వింది మేరీ.

"ఏదో ట్రై చేద్దాం... ఆ తర్వాత ఏమనుకోకు పడుకో" అంటూ అపురించింది. కానీ దీపికకు మాత్రం నిద్ర పట్టలేదు. ఆ నవ్వుతున్న ఫోటోను తదేకంగా చూస్తూ పడుకుంది.

"బావా" అనుకుంది మనసులో.

* * *

"అబ్బ బోర్‌గా ఉంది. పిక్చర్‌కు వెళ్దామా?"

"సారీ మేరీ! నాకు రావాలనిపించటం లేదు..."

## పౌష్యలక్ష్మి

గొబ్బి పేరంటాండ్రు గుసగుసల
ముసుగులో
కోటి వీణెలు మీటి గొంతెత్తి పాడారు
గంగిరెద్దుల వాని అతుకుల బొంతలో
గలగలా ధాన్యమ్ము పరవళ్ళు
తొక్కింది
పౌష్యలక్ష్మి పారాణి పసుపు వలె
చేమంతి పూదోట విరియ బూసింది
సంక్రాంతి సరదాలు చాలని ఉద్యోగి
జీతం చాలక సరిపుచ్చుకొన్నాడు.
కొత్త అల్లుడు కోర్కెలు పండగా
పెదవిపై చిరునవ్వు వెలయజేశాడు

- డా. ఆర్.ఎ. పద్మనాభరావు

"అవును ఇంకేం వస్తావ్... ప్రేమలో పడ్డావ్"

"మేరీ!"

"సరే నే వెళ్తున్నా..."

"థ్యాంక్సు వెళ్ళవే" మళ్ళీ నవల చేతిలోకి తీసుకుంది.

"దీపా"

"అబ్బబ్బ... మేరీ" విసుగ్గా తలెత్తింది. ఎదురుగా నరేన్... కాదు బావ.

"ఏమిటి దీపా! అలా చూస్తున్నావ్" ఆమె ప్రక్కనే బెడ్ మీద కూర్చున్నాడు.

"బావా" అంది అతని మెడ చుట్టూ చేతులు వేసి.

"దీపా" భుజాలు పట్టుకున్నాడు.

"బావా! నాకెందుకు చెప్పలేదు?"

"ఏమని?"

"అదే... నా బావవని"

"ఇప్పుడు తెల్సిందిగా."

"సారీ బావా!"

"ఎందుకు?"

"పో బావా...!"

"పోకుండా పట్టుకున్నావుగా."

"బావా! నాకు రాత్రి నిద్ర పడితే ఒట్టు. మేరీతో ఎవరో అన్నారట, నరేన్ వెళ్తున్నాడని. వెళ్ళలేదా... బావా! అమ్మ ఆ రోజు ఫోటోస్ ఇచ్చి ఏదో నా పెళ్ళి గురించి చెప్పింది. నేనెంత వండర్ అయ్యానో?" నవ్వాడు నరేంద్ర.

"బావా! అమ్మా నాన్నకు చెప్పాలనుకున్నావా నీ గురించి నాతో..." చిరునవ్వుతో తలూపాడు.

"ఆ రోజు ఆంటీని మీ బిల్డింగ్‌కి కొద్ది దూరంలో డ్రాప్ చేశాను. ఫోటో చూడకుండా ఉంటావా అనే భయంకొద్దీ ఇలా కూర్చున్నాను. ఆంటీ, అంకుల్ రాత్రి వెళ్ళిపోయారా?"

"ఆ... బిల్డింగ్ కావేరారు..."

"హాయ్ నరేన్" దూరంగా జరిగింది దీపిక. మేరీ నవ్వుతూ వచ్చి ఇద్దరి మధ్య కూర్చుంది.

"గుడ్. ఈ అమ్మాయిగారు రాత్రి నుండి ఒకటే కలవరింతలు బావా బావా అని" వినకనా అన్నట్లు చూశాడు. నరేంద్ర... చిన్నగా నవ్వింది దీపిక.

"ఓ. కే. ఈ సందర్భంలో ఏదైనా మంచి పిక్చర్ చూడాల్సిందే. పిక్చర్‌కని వెళ్ళానుగాని చిరాకు పుట్టి వచ్చేశాను..."

"పద్యార్ మేరీ! పదండి..." రూంకి తాళం వేసి బయటకొచ్చారు

"మా ఆఫీసు స్టాఫ్ రేం ఎక్కండి. నేను ఆటోలో వస్తాను" అంటూ ముందుకు నడిచింది మేరీ. దీపికకేసి చూశాడు. సీటు మీద వేలితో రాస్తూ తలవంచుకుని ఉంది...

"మా ఎక్కు... ఇంకా సిగ్గేనా? ఎవరనుకుంటారు మనల్ని... పరాయివాళ్ళం గాదు. మన 'పెళ్ళి గోడకు ఎక్కావు'" చేతులు తిప్పుతూ వివరిస్తున్నట్లు అన్నాడు. నవ్వుతూ వెనక కూర్చుంది దీపిక...

(సశేషం)

